# మనం



## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి



మంగళవారం । 21 । ఏప్రిల్ । 2026 పేజీలు: 9


## బిఆర్ఎస్ అధినేతను కలిసిన జూపల్లి భాస్కర్ రావు

చారకొండ,ఏప్రిల్ 20(మనం న్యూస్): జగిత్యాల లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభ లో సోమవారం వెల్దండ సింగిల్ విండో మాజీ చైర్మన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



# సమానత్వాన్ని చాటిన మహాత్మా బసవేశ్వరుడు

- బసవేశ్వరుని ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి....
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.....
- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చకుళ్ల డాక్టర్ రాజేష్ రెడ్డి....





వందల సంవత్సరాల క్రితమే వే,?కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించి సర్వమానవ సమానత్వాన్ని చాటి చెప్పిన మహాత్ముడు బసవేశ్వరుడని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చకుళ్ల డాక్టర్ రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మ బసవేశ్వరుడి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యుడు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరై బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

2



### అర్హులైన జర్నలిస్టులందరికీ

# నాగర్ కర్నూల్ జిల్లాలో అక్రిడేషన్ కార్డులు

- జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వవలసిందే.....
- మొదటి విడత దరఖాస్తులకు ఈనెల 23వ. తేదీ చివరి వరకు గడువు....
- నాగర్ కర్నూలు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వెల్లడి....

2

నాగర్ కర్నూల్ జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని నాగర్ కర్నూల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు వేగంగా పరిష్కరించాలి



కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

9

## పాత తండ అభివృద్ధికి నిధులు కోరిన నాయకులు



కేంద్ర మంత్రి బండి సంజయ్ను కలిసిన పాత తండ నాయకులు

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

2



# పాత తండ అభివృద్ధికి నిధులు కోరిన నాయకులు

**కేంద్ర మంత్రి బండి సంజయ్ను కలిసిన పాత తండ నాయకులు**
**గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి**

రేవల్లి ఏప్రిల్ 20 మనం న్యూస్ : కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ను రేవల్లి మండల బీజేపీ నాయకులు సోమవారం కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా రేవల్లి మండలం పాత తండ గ్రామపంచాయతీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతి, వీధి దీపాలు, కమ్యూనిటీ భవనం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు తగిన నిధులు కేటాయించాలని నాయకులు వినతి పత్రం సమర్పించారు. మండలంలో ఏకైక తండ గ్రామపంచాయతీగా ఉన్న పాత తండపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాలునాయక్, గిరిజన మోర్చా జిల్లా నాయకుడు తిరుపతి నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వాన్ని చాటిన మహాత్మా బసవేశ్వరుడు

**- బసవేశ్వరుని ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి....**
**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.....**
**- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చకుళ్ళ డాక్టర్ రాజేష్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 20 (మనం బ్యూరో): వందల సంవత్సరాల క్రితమే వే,?కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించి సర్వమానవ సమానత్వాన్ని చాటి చెప్పిన మహాత్ముడు బసవేశ్వరుడని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచ్చకుళ్ళ డాక్టర్ రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మ బసవేశ్వరుడి జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యుడు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరై బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.


అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక అభ్యుదయ వాదని తెలిపారు. మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆ మహనీయుడి ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు.

బసవేశ్వరుడి మార్గంలో ప్రతీఒక్కరు నడవాలన్నారు. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని కొనియాడారు. ఆయన బోధించిన అభ్యుదయవాద సంప్రదాయమే నేడు లింగాయత్ ధర్మంగా మారిందన్నారు. 12వ. శతాబ్దంలోనే మహిళలకు సముచిన స్థానం కల్పించారన్నారు. బసవేశ్వరుడు చెప్పిన సిద్ధాంతాలను కేవలం మాటల్లో కాదు, మన జీవితాల్లో ఆచరణలో పెట్టి ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే ఆయనకు మనం నిజమైన గౌరవం తెలిపినట్లవుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ....., మూఢనమ్మకాల పైన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు బసవేశ్వరుడన్నారు. ప్రప్రథమ సంఘసంస్కర్త సమతవాదని ఎమ్మెల్యే ప్రశంసించారు. అణగారిన వారి వర్గాల పట్ల ఆశావాది నిరంతర మార్గదర్శకుడన్నారు. బసవేశ్వరుని మార్గాన్ని ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే తెలిపారు. ఆ రోజుల్లోనే స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించారన్నారు.

లింగాయత్ కుల సంఘ నాయకులు నాగర్ కర్నూల్ పట్టణంలో బసవేశ్వరుని విగ్రహం బసవేశ్వర భవన ఏర్పాటుకు కృషి చేయాలని కోరగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీరాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు జెమిని సురేష్, జిల్లా ప్రెసిడెంట్ గిరిజ శంకర్, సెక్రెటరీ రాజేష్, మమ్మాయిపల్లి రాజు, మహదేవన్పేట రవిశంకర్, రాజేష్ వీరశైవ లింగాయత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ నాగర్ కర్నూల్ జిల్లాలో అక్రిడేషన్ కార్డులు

**- జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వవలసిందే.....**
**- మొదటి విడత దరఖాస్తులకు ఈనెల 23వ. తేదీ చివరి వరకు గడువు....**
**- నాగర్ కర్నూలు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వెల్లడి....**



ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 20 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని నాగర్ కర్నూల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు.

నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పి. విజయ్ కుమార్, యం. చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే. ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి వెంకటస్వామి, ఎం. శ్రీనివాసులు, నేతాజీ గౌడ్ లు సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ......, అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలన్నారు. అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి, కమిటీ సభ్యులపై ఉందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. అక్రిడిటేష కార్డు కొరకు నమోదు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ జారి ప్రక్రియను రంగారెడ్డి జిల్లా నుండి నాగర్ కర్నూల్ జిల్లా కు మార్చేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గతంలో నాగర్ కర్నూలు జిల్లాకు గుర్తింపుగా ఉన్న నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బ్రహ్మగిరి, మన్ననూర్ లను ప్రత్యేకంగా గుర్తించి, మీడియా అక్రిడేషన్ కార్డులపై ప్రత్యేక అక్రిడేషన్ కార్డుల మంజూరు చేసేలా, కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.

ఈనెల 25వ. తేదీన జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరుకై మొదటి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులంతా ఈ నెల 23వ. తేదీలోగా మీడియా అక్రిడేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 23వ. తేదీ లోగా దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన విధంగా ఈనెల 30వ. లోగా మీడియా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ స్పష్టంగా తెలిపారు.

అనంతరం నూతన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి జె. కిరణ్ కుమార్, నూతనంగా ఎంపికైన జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీ సభ్యులు పి. విజయ్ కుమార్, యం. చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే. ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి. వెంకటస్వామి, ఎం. శ్రీనివాసులు, నేతాజీ గౌడ్ లు పాల్గొన్నారు.

# వనపర్తిజిల్లా లో సంక్షేమ వారోత్సవాలు
# ఘనంగా నిర్వహించాలి

**వసతి గృహాలు, పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలకు కలెక్టర్ ఆదేశాలు**



వనపర్తి, ఏప్రిల్ 20 మనం న్యూస్: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో ఆయన స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

ఈ నెల 20 నుంచి 26 వరకు జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి కిచెన్ పరిశుభ్రత, సానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

మెస్ కమిటీలు సక్రమంగా పనిచేస్తున్నాయా, స్టాక్ రిజిస్టర్లలో విద్యార్థుల సంతకాలు ఉన్నాయా అన్న విషయాలను పరిశీలించాలని ఆదేశించారు. వంట సామాగ్రి గడువు తేదీలు తనిఖీ చేయడం, సూపర్వైజర్ రుచి చూసిన తర్వాతే భోజనం వడ్డిస్తున్నారా అనే అంశాలను ఖచ్చితంగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు.

వసతి గృహాలు, పాఠశాలల్లో అవసరమైన మరమ్మతుల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన గూగుల్ ఫారమ్లో నమోదు చేయాలని సూచించారు.

వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు విద్యార్థులకు టాలెంట్ ఫెస్టివల్ నిర్వహించి క్విజ్, డిబేట్ కార్యక్రమాలు చేపట్టాలని, మూడో రోజు మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. నాలుగో రోజు తల్లిదండ్రులను ఆహ్వానించి ప్రభుత్వ సౌకర్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు. తదుపరి రోజుల్లో స్కిల్ డెవలప్మెంట్, సమ్మర్ క్యాంపులు, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

**పోస్టర్ల ఆవిష్కరణ**

ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశుసంవర్ధక శాఖ రూపొందించిన పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకానికి సంబంధించిన పోస్టర్ను కూడా విడుదల చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్, ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈవో యాదయ్య, హౌసింగ్ పీడీ విఠోబా తదితర అధికారులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుడు సమానత్వానికి ప్రతీక


**కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి, ఏప్రిల్ 20మనం న్యూస్: సమాజంలో మూఢనమ్మకాలు బలంగా ఉన్న కాలంలో ప్రజలను చైతన్యపరుస్తూ మూఢాచారాల నుండి దూరం చేసిన మహనీయుడు మహాత్మా బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. సోమవారం మహాత్మా బసవేశ్వర 893వ జయంతి వేడుకలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా బసవేశ్వరుడి చిత్రపటానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది అని గుర్తుచేశారు. లింగవివక్షను సమూలంగా వ్యతిరేకిస్తూ సమానత్వాన్ని బోధించిన మహనీయుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.

లింగాయత ధర్మాన్ని స్థాపించి, చిన్న వయస్సులోనే శివపురాణ గాధలను అవగతం చేసుకున్న గొప్ప వ్యక్తిత్వం బసవేశ్వరుడిదని కొనియాడారు. ఇలాంటి మహనీయుడి జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, డివైఎస్వో సుధీర్ రెడ్డి, లింగాయత సంఘం నాయకులు, వీరశైవ మహాసభ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



9

టీబీ ముక్త్ భారత్ అభియాన్: పెనిమెళ్ల గ్రామంలో క్షయవ్యాధి వైద్య శిబిరం విజయవంతం

ఉప్పునుంతల, ఏప్రిల్ 20 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెనిమెళ్ల గ్రామంలో నిర్వహించిన క్షయవ్యాధి నిర్ధారణ వైద్య




శిబిరం విజయవంతంగా కొనసాగింది. ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించగా, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 86 గ్రామాలను హై రిస్క్ గ్రామాలుగా గుర్తించినట్లు వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న తెలిపారు. వాటిలో భాగంగా ఎంపికైన పెనిమెళ్ల గ్రామంలో మొబైల్ హ్యాండ్ హెల్ ఎక్స్రే యంత్రం ద్వారా క్షయవ్యాధి నిర్ధారణపరీక్షలునిర్వహించారు. ముఖ్యంగా 14 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎక్స్రే పరీక్షలు చేయించుకోవాలని ఆమె గ్రామస్తులకు సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ, క్షయవ్యాధి ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం అవుతుందని, రోగులకు ఆరు నెలల పాటు ఉచిత చికిత్స అందించబడుతుందని వివరించారు. అదనంగా, నిశ్చయ పోషణ యోజన పథకం ద్వారా ప్రతి నెల రూ. 1000 ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. అలాగే టోటల్ హెల్త్ అపోలో ఫౌండేషన్ ద్వారా పోషకాహార కిట్లు కూడా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

రోగులు మధ్యలో చికిత్స నిలిపివేయకుండా పూర్తి కాలం పాటు తీసుకోవడం అత్యంత అవసరమని ఆమె స్పష్టం చేశారు. క్షయవ్యాధి పూర్తిగా నయం కావడానికి వైద్యుల సూచనలు పాటించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెడసాని శ్రీలత విజేందర్ రెడ్డి, వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న, క్షయవ్యాధి పర్యవేక్షకులు ఎం.డి ఆరిఫ్ ఖాన్, పుట్ట శరత్ బాబు, సూపర్వైజర్ ప్రభావతి, ఎంఎల్హెచ్పి హిమ బిందు, నవ్య, ఐశ్వర్య, రాజు, ఆరోగ్య కార్యకర్తలు జగదీష్, శ్రీను, మంజుల, భవిష్య, భరత్ తదితర వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

===========



# రేవల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రైతులకు ఊరట**

**రైతులకు స్థానికంగానే పంట విక్రయించే అవకాశం**

రేవల్లి ఏప్రిల్ 20 మనం న్యూస్ : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు రేవల్లి మండల కేంద్రంలో మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు తమ పంటను దూర ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రంలోనే విక్రయించుకునే అవకాశం కల్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి వాడల పర్వతాలు, గ్రామ సర్పంచ్ టప్పు రాజయ్య, సింగిల్ విండో చైర్మన్ రఘు పాల్గొని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారికి రేవల్లి మండల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రజాప్రతినిధులు కృషి చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**ఎస్సీ కాలనీలలో రాకపోకల పునరుద్ధరణ**

**సర్పంచ్ శ్రీనివాసులు**

ఉప్పునుంతల, ఏప్రిల్ 20 (మనం న్యూస్): మండల కేంద్రంలోని పలు కాలనీలలో పారిశుద్ధ్య పనులను గ్రామపంచాయతీ సిబ్బంది ముమ్మరంగా చేపట్టారు. గ్రామ సర్పంచ్ చింతగల శ్రీనివాసులు స్వయంగా కాలనీలను సందర్శించి పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ కాలనీలలో పేరుకుపోయిన మురుగు కాలువలను శుభ్రపరిచారు.అంటువ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తగా బ్లీచింగ్ పౌడర్ను చల్లించారు. దోమల బెడద అధికంగా ఉన్న నేపథ్యంలో మురుగునీరు నిల్వ కాకుండా పారే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు.ప్రజలు తమ ఇళ్ల ముందు మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిశుభ్రతకు సహకరించాలని సర్పంచ్ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఎవరికి అసౌకర్యం కలగకుండా తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా ఎస్సీ కాలనీలో వర్షాకాలంలో జాలునీటి సమస్యల వల్ల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు నీరు సులభంగా ప్రవహించేలా మార్గాలను పునరుద్ధరించినట్లు తెలిపారు.

తాగునీరు, మురుగునీటి కాలువలు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేయాలని సర్పంచ్ చింతగల శ్రీనివాసులు కోరారు.



# మద్యపాన రహిత గ్రామంగా నిలిచేలా అందరి సహకారం అవసరం

**- సర్పంచ్ శ్రీలత**



ఉప్పునుంతల, ఏప్రిల్ 20 (మనం న్యూస్): గ్రామంలో మద్యం విక్రయాలను పూర్తిగా నిర్మూలించి, మద్యపాన రహిత గ్రామంగా ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆమె అధ్యక్షతన బెల్ట్ షాప్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపానం కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో మద్యం విక్రయాలను స్వచ్ఛందంగా నిలిపివేయాలని బెల్ట్ షాప్ యజమానులను కోరారు.

గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని సూచించారు. మద్యపానం లేని గ్రామంగా మారితే యువతకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని, గ్రామానికి మంచి పేరు వస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ జైపాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, జిపిఓ శంకర్, నాయకులు మెడ సాని విజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు సజ్జు, నారమ్మ హుస్సేన్, సుధాకర్, మారం రవి, పుష్ప నాగరాజు, యాదమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు కూడా సమావేశంలో పాల్గొని మద్యపాన నిర్మూలనకు తమ మద్దతు ప్రకటించారు.



## వెలుగొమ్ముల గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

**గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం : సర్పంచ్ సువర్ణ రెడ్డి**

జడ్చర్ల మిడ్జిల్ ఏప్రిల్ 20(మనం న్యూస్)వెలుగొమ్ముల గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని సర్పంచ్ సువర్ణ రెడ్డి అన్నారు.సోమవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యం లో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులకోసం జడ్చర్ల శాసన సభ్యుడు అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలిచిందన్నారు.గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.రేషన్ కార్డు లేని నిరుపేదలకు, వృద్ధులు,వితంతు పింఛన్లు కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 20 (మనం బ్యూరో): సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జీవి శ్యాంప్రసాద్ లాల్, జెడ్పి సీఈవో దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ......, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అని శాఖల అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శించొద్దని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయానికి విరాళం అందజేత

**సర్పంచ్- మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.**

వెల్దండ ఏప్రిల్ 20 (మనం న్యూస్ )వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెనకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ని వారి నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన కమిటీ సభ్యుల సూచన మేరకు ఆలయ నిర్మాణం కోసం 51000/- వేల రూపాయలు అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆలయ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కున పాండు వార్డ్ మెంబర్ శేఖర్, ఆనంద్, నీరాజన్ బలరాం, జగిలి ఆనంద్, గోరటి భరత్, డేవిడ్,రాజు, మౌళి,శ్రీనివాస్ ,వెంకటేష్ ,సంజీవ,చిన్న,సుధాకర్, కిరణ్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న

**సర్పంచ్- కేశమల్ల అనుష కృష్ణ.**

వెల్దండ ఏప్రిల్ 20 (మనం న్యూస్ )వెల్దండ మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో మంచినీటి సమస్యలు తీర్చిన గ్రామ సర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ సహకారంతో 1వ వార్డు లో మంచినీటి సమస్య మరియు గ్రామ పంచాయతీ ఆవరణంలో అక్కడికి వచ్చిన మహిళా అధికారులకు, ఆశ వర్కర్లకు, మహిళలకు బాత్రూం సమస్య ఉండడంతో నూతన బాత్రూం నిర్మించి ఈరోజు బాత్రూం అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ప్రసాద్ చారి, మరియు కార్యదర్శి మాధవి, వార్డు సభ్యులు జక్కుల మల్లేష్ యాదవ్, గంగపురం రమేష్, నిరంజన్,శ్రీధర్ గౌడ్, మమత అనిల్, తిరుపతి, లలిత మల్లయ్య, అంజయ్య, రజిని జానీ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఒక సమర్ధవంతమైన నాయకుడు భాస్కర్ రెడ్డి

**- సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆశాదీప్ రెడ్డి**

చారకొండ,ఏప్రిల్20(మనం న్యూస్): గోకారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంతిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించడంతో మండల నాయకులతో సమాచారం తెలుసుకున్న రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి సోమవారం భాస్కర్ రెడ్డి స్వగ్రామం గోకారం లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేమని,సర్పంచ్ గా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో



పాటు సేవలందించారు.ఒక సమర్ధవంతమైన రాజకీయ నాయకుని కోల్పోయామని వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారోజీ లింగాచారి,బొడ్డుపల్లి కొండల్,చంద్రాయన్ పల్లి సర్పంచ్ శంకర్ ముదిరాజ్,ఉపసర్పంచ్ డేరంగుల వెంకటయ్య,మాజీ ఉపసర్పంచ్ సొప్పరి పర్వతాలు,నాయకులు జమ్ముల నాగేష్,పోలే రవి,లక్ష్మారెడ్డి,జంగయ్య,వెంకటయ్య,సత్తయ్య, మల్లయ్య,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బడిబాట కార్యక్రమం ప్రారంభం

**కరపత్రాల విడుదల**



ఉప్పునుంతల, ఏప్రిల్ 20 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలే విశ్వజనీన ఆలోచనలకు పునాదులు అని యుపిఎస్ తాడూరు ప్రధానోపాధ్యాయులు జే. రామస్వామి పేర్కొన్నారు. సోమవారం తాడూరు మండలం ఉప్పునుంతల పరిధిలోని యుపిఎస్ తాడూరు పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గౌరవ మండల విద్యాశాఖ అధికారి శ్రీ జి. చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాస్ రెడ్డి కలిసి బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిపై ఉందన్నారు.అనంతరం తాడూరు గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జే. రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజాస్వామ్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ, విశాల దృక్పథం, సామాజిక బాధ్యత వంటి విలువలు విద్యార్థుల్లో పెంపొందుతాయని తెలిపారు. ఇవే భవిష్యత్ సమాజ నిర్మాణానికి బలమైన పునాదులని అన్నారు.

అలాగే రానున్న విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థికి ప్రభుత్వం 21 వస్తువులతో కూడిన కిట్ను అందజేయనున్నదని చెప్పారు. ఇందులో పెన్నులు, పెన్సిళ్లు, పుస్తకాలు, బూట్లు, బెల్టులు, దుస్తులు వంటి అవసరమైన సామగ్రి ఉంటాయని వివరించారు. అంతేకాకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో ఉదయం అల్పాహారం కూడా అందించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కట్టుబడి ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి, విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, శ్యామల, కమల, వసంత్ కుమార్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

---



## అమృత పథకం పనుల గురించి జిల్లా కలెక్టర్‌కు వినతి

**కొత్తకోట పట్టణ ప్రజలకు సంపూర్ణంగా మంచినీటి అవసరాలు తీర్చాలని భాజపా డిమాండ్.**

కొత్తకోట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ కొత్తకోట పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కొత్తకోట పురపాలక సంఘానికి 'అమృత పథకం' క్రింద 2023 నాడు కొత్తకోట ప్రజల మంచినీటి అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరి అయినా రూ' 14..95 కోట్ల నిధుల పనులను చేయడంలో ఆలస్యం చేస్తున్నారని, త్వరితగతిన పనులను ప్రారంభించి పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పట్టణంలో రోజురోజుకు విస్తరిస్తున్న నూతన కాలనీవాసులు, పెరిగిపోతున్న పట్టణ జనాభా దృశ్య తగినన్ని మంచినీటి సరఫరా జరగడం లేదని భాజపా పార్టీ నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి శ్రీనివాసరెడ్డి పట్టణ అధ్యక్షులు, కొమ్ము భరత్ భూషణ్ జిల్లా ఉపాధ్యక్షులు, రాసమోని సాయిరాం, మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి, నెల్లికంటి శ్రీకాంత్ రెడ్డి, సత్యం సాగర్, గండు రవీందర్ గౌడ్, రాజారాం యాదవ్, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

---

# పూడికతీత పనులు.. గ్రామ వికాసానికి బాటలు

**నర్సంపల్లి సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం.**

ఊరుకొండ ఏప్రిల్ 20 (మనం న్యూస్): స్థానిక మండల పరిధిలోని సోమవారం నర్సంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచి పులిమామిడి శైలజ శ్రీశైలం రేకులకుంట కట్ట చేపల చెరువు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక సర్పంచి సంభాషిస్తూ వికసిప్ భారత్ రాజీవ్ అజీవిక మిషన్ కింద చెరువులో పూడికతీత గ్రామీణ ఉపాధి కల్పనా నీటి నిల్వల సామర్థ్యం పెంచడం వ్యవసాయానికి యోగ్యకరమైన మేలు చేయడమే లక్ష్యంగా పూడికతీతలను ప్రారంభించడం జరిగింది.గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చెరువు పూడిక తీసివేయడం వల్ల నీటినిలో సామర్థ్యం పెరుగుతుందని రైతుల పొలాల్లో సారవంతమైన ఎరువులుగా మారి వ్యవసాయ దిగుబడి ఎక్కువగా వస్తుందని ఆకాంక్షించారు. గ్రామస్తులకు ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులకు కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వికసిత్ భారత్ జి రామ్ జి అనే ఉపాధి హామీ కార్యక్రమం కింద పూడుకతీత పనుల కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పులిమామిడి లక్ష్మీ, రాఘవేందర్,స్వరూప, విజయ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీ రెడ్డి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పైళ్ల గోపాల్,శ్రీనివాస్ రెడ్డి కాశయ్య,శేఖర్ రెడ్డి,రాంరెడ్డి,జైపాల్ రెడ్డి,శంకర్,కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నస్రిన్,భారతమ్మ, ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.







---





## 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై అవగాహన కార్యక్రమం

**ఎంపీడీఓ- కృష్ణయ్య.**

వెల్దండ ఏప్రిల్ 20 (మనం న్యూస్ ) వెల్దండ మండల కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు 15 వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై తీసుకోవలసిన చర్యలపై అవగాహన సమావేశం సోమవారం ఎంపీడీవో కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రికార్డుల నిర్వహణ, డిజిటల్ కీ లు వాడటంపై సూచనలు చేయడం జరిగింది. అలాగే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించుకొనుటకు , మండలానికి లక్ష్యంగా నిర్ణయించిన మేరకు ఇదివరకే గుర్తించిన లబ్ధిదారులు గృహప్రవేశం చేసుకొనుటకు చైతన్య పరచాలని కోరడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యికూడా ఇంకా మార్క్ అవుట్ వేసుకోని లబ్ధిదారులు వెంటనే మార్క్ అవుట్ తీసుకొని ఇండ్ల పనిని ప్రారంభం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరడం జరిగింది. ఉపాధిహామీ పనులకు ప్రతి గ్రామంలో కనీసం 100 మంది కూలీలు పనికి వచ్చునట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, అందుకు అందరు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబెర్స్ కూడా సహకరించాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ లక్ష్మణ్, ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ఫీల్డ్ అసిస్టెంట్‌ను ప్రశంసించిన... ఎంపీడీవో కృష్ణయ్య

వెల్దండ ఏప్రిల్ 20 (మనం న్యూస్ )వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనిలో భాగంగా ఫీల్ అసిస్టెంట్ వెంకటయ్య జిల్లాలోనే ఎక్కువ మంది కూలీలను పనిలో పెట్టినందుకు అలాగే 100% ఎన్ఎంఎంఎస్ అటెండన్స్ పూర్తి చేసినందుకు గాను నాగర్ కర్నూల్ డిఆర్డిఓ సూచనల మేరకు ఎంపీడీవో కృష్ణయ్య శాలువాతో సత్కరించి, 1000/- రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతిగా అందజేసి అభినందలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదేవిధంగా అందరు ఫీల్ అసిస్టెంట్స్, మేట్స్ పనిచేసి మండలానికి గుర్తింపు తీసుకురావాలని ఎంపీడీఓ కృష్ణయ్య కోరడం జరిగింది.



# రేవల్లి మండలానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు

**జిల్లా కలెక్టర్కు వినతి ఫలించిందన్న మాజీ ఎంపీటీసీ శ్రీశైలం**

రేవల్లి ఏప్రిల్ 20 మనం న్యూస్ : వనపర్తి జిల్లా రేవల్లి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. మండల రైతులకు ఇది ఊరటనిచ్చే నిర్ణయంగా భావిస్తున్నారు. మండలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ నాగపూర్ మాజీ ఎంపీటీసీ డి. శ్రీశైలం ఈ ఏడాది మార్చి 23న జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. రైతులు పంట విక్రయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అందులో ప్రస్తావించారు.

ప్రభుత్వం కేంద్రాన్ని మంజూరు చేయడంతో మాజీ ఎంపీటీసీ శ్రీశైలం స్పందిస్తూ రైతుల సమస్యను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా, రైతులకు సంబంధించిన అంశాల్లో మరింత వేగంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నాయకులు సూచించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు సి. నర్సింహా తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి అడుగులు

**- ఇచ్చిన మాట ప్రకారం రెండో నెల రూ. ఒక లక్ష చెక్కు అందజేసిన విప్,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**- హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు ....**

ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 20 (మనం బ్యూరో): విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆలోచన మేరకు రూపుదిద్దుకున్న పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం సేవలు మరింత విస్తృతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. గత నెలలో విలేకరులకు విప్ ఇచ్చిన మాట ప్రకారం రెండో నెల జర్నలిస్టుల సంక్షేమ నిధికి రూ.1 లక్ష చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేదికగా సోమవారం సాయంత్రం సంఘం సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ముందుగానే చెప్పానన్నారు. అందరూ కలిసి సంక్షేమ నిధిని మరింత బలోపేతం చేసుకుని ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలని సంఘం సభ్యులకు సూచించారు.

కార్యక్రమంలో సంఘం సభ్యులు వాకిటి అశోక్, మధుసూదన్ రెడ్డి, జిల్లెల రఘు, జకీ, భాస్కరాచారి, తిరుపతయ్య, పల్లెమోని యాదయ్య, సతీష్ కుమార్, రమాకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, పేట వెంకటయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

**- నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, బాదావత్ సంతోష్.....**




ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 20 (మనం బ్యూరో): జిల్లాల్లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా 100% పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయము నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో 2002 ఓటర్ జాబితా ప్రకారం ప్రస్తుత ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం సుదీర్ఘంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ....., ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని దిశ నిర్దేశం చేశారు. నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రానున్న వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్, ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలన్నారు. ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని తెలియజేశారు. ఈ ప్రక్రియను ఈ నెల చివరి తేదీలోగా పూర్తి చేయాలని తెలిపారు.




.....జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న 7,38,439 మంది ఓటర్లు గాను ఇప్పటి వరకూ 4,74,767 మంది ఓటర్లను 2002 ఓటర్ జాబితా ప్రకారం గుర్తించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. 64.29% మ్యాపింగ్ ప్రక్రియ జరిగిందని తెలిపారు. రానున్న 10 రోజులో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో మ్యాపింగ్ శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆర్డీవోలతో సమావేశం నిర్వహించి, 2002 ఓటర్ జాబితా ప్రకారం, ప్రస్తుతం ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆర్డీవోలను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని మూడు నియోజకవర్గాల పురోగతిని గణాంకాల ఆధారంగా కలెక్టర్ సమీక్షించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, సమానమైన వివరాలు, బ్లర్ ఫోటోలు వంటి లోపాలను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులు, ఎంట్రీలు, సవరణలు, తొలగింపులు, నవీకరణల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# సగర సంఘం వనపర్తి జిల్లా నూతన కమిటీ

కొత్తకోట ,ఏప్రిల్ 20 (మనం న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో సగర సంఘం భవనంలో సోమవారం జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య ఆధ్వర్యంలో.. కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన సగర సంఘం సభ్యులకు కీలక పదవులు అప్పగించి..నియామక పత్రాలు అందజేశారు.




పోతులపల్లి నరేంద్ర సగర - జిల్లా ఉపాధ్యక్షులు,

ఎస్.పి. సురేష్ సగర - జిల్లా సహాయ కార్యదర్శి,

పి. వినోద్ సగర - జిల్లా సంయుక్త కార్యదర్శి,

పి. శంకర్ -జిల్లా లీగల్ అడ్వైజర్, సి. ఎల్లస్వామి -జిల్లా ప్రచార కార్యదర్శి, సి. కురుమూర్తి -జిల్లా కార్యవర్గ సభ్యులు, సి. జెసిబి అరుణ్ -జిల్లా కార్యవర్గ సభ్యులు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని అలాగే సామాజిక కార్యక్రమంలో భాగస్వామ్యం అయి సేవ కార్యక్రమాలు చేయాలని.. చదువుకునే పేద విద్యార్థులకు చేయూతను అందించాలని పిలుపునిచ్చారు.

# వేసవి క్రీడా శిక్షణా శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా క్రీడల అధికారి టి. సుధీర్ కుమార్ రెడ్డి.**



వనపర్తి ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి) వనపర్తి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు నిర్వహించేందుకు దరఖాస్తులు చేయాలని జిల్లా క్రీడల అధికారి టి. సుధీర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 నుండి జూన్ 7 వరకు బాల బాలికలకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, చెస్, హాకీ ఇతర క్రీడల నిర్వహణకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు అనుమతి ఇచ్చారని తెలిపారు. వేసవి శిక్షణ నిర్వహణకు ఆసక్తి ఉన్న పీఈటీ, పిడి, సీనియర్ క్రీడాకారులు దరఖాస్తులు చేసుకోవాలని గౌరవ వేతనం కింద 5000 కూడా ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ఆసక్తి కలిగిన వారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని రెండవ అంతస్తులు గల 201 గదిలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

# పరస్పర సహకారం.. ప్రగతికి సోపానం!

**గ్రామ వికాసం--మన బాధ్యత.**
**. డి ఆర్ డి ఓ జిల్లా ప్రాజెక్ట్ అధికారి చిన్న ఓబులేష్ రెడ్డి.**
**- వృక్షాలను పెంచాలి--పచ్చని గ్రామాలుగా మారాలి..**
**మండల అభివృద్ధి అధికారి కొప్పుల సత్యపాల్ రెడ్డి.**



ఊరుకొండ ఏప్రిల్ 20 (మనం న్యూస్): ఊరుకొండ మండల స్థానిక రైతు వేదిక కార్యాలయంలో సోమవారం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శుల స్థానిక సర్పంచ్ల సంయుక్త కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగర్కర్నూల్ జిల్లా డి ఆర్ డి ఓ అధికారి చిన్న ఓబులేష్ రెడ్డి పాల్గొని వ్యాఖ్యానిస్తూ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామ పంచాయతీలు అభివృద్ధిలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించాలని వికసిద్భారత్ రాజీవ్ అజీవి కమిషన్(ఉపాధి హామీ పథకం) మరింత ప్రతిష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచాలని పచ్చదనం పెంపుపై ప్రధాన చర్చ జరిగింది. గ్రామపంచాయతీకి సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పరస్పరం సహకరించుకోవాలని ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని పిడి స్పష్టం చేశారు.గ్రామపంచాయతీ సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి కార నిర్వహణ బాధ్యతలతో పనులు నిర్వహించాలి గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన పారిశుధ్యం త్రాగునీరు వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతులతో ఇరువురు మధ్య అవగాహన పరస్పర సహకారం చాలా ముఖ్యమని క్షేత్రస్థాయిలో వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ నిధుల పారదర్శకతలో పనులు జరగాలని ఆకాంక్షించారు.

లేబర్ సంఖ్య పెంపు-ఉపాధి హామీ పటిష్టత₹

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనుల సంఖ్యను కూలీల సంఖ్యను లేబర్ను 'గణనీయంగా 'పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనా ప్లాంటేషన్ కాల్వల పూడిక తీత వంటి పనులను కూలీలతో చేయించడం ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించవచ్చని పంచాయతీ కార్యదర్శులు నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ వేతనాలు సకాలంలో అందేలా చూడాలని డి ఆర్ డి ఓ పి డి చిన్న ఓబులేష్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక అభివృద్ధి అధికారి కొప్పుల సత్యపాల్ రెడ్డి సంభాషిస్తూ గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడం పర్యావరణ పరిరక్షణ కోసం బారిక వృక్షాలను నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని హరితహారం వంటి పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా పంచాయతీ తీసుకోవాలని కోరారు.ఖాళీ స్థలాల్లో ఇండ్లకు ఇరువైపులా పాఠశాలలో స్మశాన వాటికల వద్ద మొక్కలు నాటడం ద్వారా గ్రామాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చని కొనియాడారు.ఉపాధి హామీ కూలీలను పని కల్పించడంలో జిల్లాలోని అగ్రభాగాన ఉన్న ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన ఫీల్ అసిస్టెంట్ ప్రమోద్ ను సన్మానించి పారితోషికన్ని కూడా అందించి సన్మానించడం జరిగింది. సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు డిఆర్డిఏ అధికారుల ఉమ్మడి కృషి వల్ల గ్రామాలు ఆదర్శవంతంగా మారుతాయని బాధ్యతమైన పాలన ఉపాధి పెంపు వృక్షాల పెంపకం ద్వారా గ్రామీణ ప్రాంతాల ఆర్థికంగా పర్యావరణంగా 'అభివృద్ధి పథంలో 'ముందుకు ప్రయాణిస్తాయని వ్యాఖ్యానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, ఏపీవో,టెక్నికల్ అసిస్టెంట్లు,గ్రామాల ప్రజా ప్రతినిధులు,పంచాయతీ అధికారులు పాల్గొనడం జరిగింది.

---

# రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బీసీ జేఏసీ నాయకుడు తాళ్ల సురేష్ గౌడ్

**- చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి**



కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 20 (మనం న్యూస్): కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన కల్వకుర్తి బీసీ జేఏసీ ముఖ్య సభ్యుడు, కల్వకుర్తి మండల గౌడ సంక్షేమ సంఘం సెక్రటరీ తాళ్ల సురేష్ గౌడ్ ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం రాత్రి సుమారు 6 గంటల సమయంలో కారు ఢీకొట్టి వెళ్లిపోవడంతో ఆయనకు కుడి కాలు పూర్తిగా దెబ్బతింది. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే తాళ్ల సురేష్ గౌడ్ బీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మంచి గుర్తింపు పొందారు. గ్రామ ప్రజలకు, బీసీ సంఘాలకు, గౌడ సంఘ సభ్యులకు అండగా నిలుస్తూ సేవలందించిన ఆయనకు ఈ ప్రమాదం జరగడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో ప్రస్తుతం చికిత్స ఖర్చులు భారంగా మారాయి. వైద్యులు శస్త్రచికిత్సతో పాటు దీర్ఘకాలిక చికిత్స అవసరమని సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటికే చికిత్స కోసం భారీగా ఖర్చు అవుతుండగా, ఇంకా మరిన్ని ఖర్చులు వచ్చే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సహృదయులు, మిత్రులు, బీసీ నాయకులు, గౌడ సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.సహాయం చేయదలిచిన వారు ఆయన భార్య బి. రజిత ఫోన్పే / గూగుల్ పే నెంబర్ 6300662439 కు నగదు పంపించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

---





## మన్ననూరు, బ్రహ్మగిరి సెంటర్లలో పనిచేసే అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి

**- టి యు డబ్ల్యు జే, ఐ జే యు ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి...**

(అమ్రాబాద్) ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 20 (మనం బ్యూరో): అచ్చంపేట నియోజకవర్గం లో ఉన్న మన్ననూర్, బ్రహ్మగిరి సెంటర్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు గతంలో మాదిరిగానే అక్ర రేషన్ కార్డు ఇవ్వాలని, గత కొద్దిరోజుల క్రితం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని రాష్ట్ర సమావేశంలో వినతి పత్రా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో అక్రిడేషన్ కమిటీ ఒక తీర్మానం చేసి పంపించడానికి కూడా మన యూనియన్ తరపున అధ్యక్ష, కార్యదర్శులు విజయకుమార్, సురేష్ కుమారులు కలెక్టర్ కు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో విజ్ఞప్తి చేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అందుకు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కల్వకుర్తి ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఉన్న ఇబ్బందిని తొలగించే విషయంలో మన యూనియన్ జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కూడా లేఖలు ఇవ్వడం జరిగిందన్నారు. డిపిఆర్ఓ కిరణ్ కుమార్ ద్వారా ఈ కమిషనరేట్ కు లేక పంపించడం జరిగిందని తెలిపారు. దాని ఫలితంగా రంగారెడ్డి జిల్లా నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు మార్చడం జరిగిందన్నారు. అందుకు మన యూనియన్ తరపున కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగిందన్నారు.

## ఈనెల 26న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

**-కరపత్రం విడుదల చేసిన విశ్వబ్రాహ్మణులు.**

వనపర్తి ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి) శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవ వేడుకలు ఈనెల 26న ఘనంగా జరుపనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన ఉత్సవాల కరపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం చారి, గౌరవ అధ్యక్షులు చెన్నయ్య, ఆలయ అధ్యక్షులు యాదాచారి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సంతోష్, మధు, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆరాధన ఉత్సవాలకు తోచిన సాయం చేయాలని నిర్వాహకులు కోరారు.





## గుండెపోటు వ్యాధిగ్రస్తుని ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

**- మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి....**

ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 20 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఆదివారం అర్ధరాత్రి కోడేరు మండలం కేంద్రానికి చెందిన నరసింహ 45 సంవత్సరాల వ్యక్తికి గుండెపోటు రావడంతో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం చేరుకున్నారు. రాత్రి ఒంటిగంట సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ వైద్యుడు డాక్టర్ బి. సూర్యనారాయణతో పాటు వైద్య బృందం డాక్టర్ మాచిపెద్ది మౌర్య విధి నిర్వహణలో ఉండి గుండెపోటుతో వచ్చిన రోగిని ప్రత్యేకంగా పలు ఆరోగ్య పరీక్షలు చేసి క్షుణంగా పరిశీలించారు. అనంతరం అతనికి గుండెపోటు వచ్చిందని నిర్ధారించి జనరల్ ఫిజీషియన్ విభాగాధిపతి డాక్టర్ సూర్య నారాయణ సూచనల మేరకు వైద్యులు ప్రత్యేక వైద్యం త్రంబో లైసిస్ అందించారు. రోగికి ప్రత్యేకంగా రూ.45వేల విలువగల టెనెక్టి ప్లేస్ ఇంజక్షన్ ఇచ్చి అత్యవసర రోగి గుండెపోటు నివారణతో ప్రాణాలు కాపాడారు. ప్రభుత్వ వైద్యులు అందించిన సేవలకు ఈ ప్రాంత ప్రజలు హర్షిస్తున్నారు. ఉన్నత చికిత్స నిమిత్తం ప్రత్యేక అంబులెన్స్ లో కార్డియాలజీ సేవలకు ఉస్మానియా ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ వైద్యులు డాక్టర్లు మాచిపెద్ది మౌర్య, వంశీ, తన్మై, నర్సింగ్ అధికారులు స్వాతి, వెంకటమ్మ, హలీమా ఉన్నారు.

## గోపాల్‌పేటలో విషాదం..

**కోనేటిలో పడి వ్యక్తి మృతి**

ఉమ్మడి గోపాల్పేట, ఏప్రిల్ 20 మనం న్యూస్ : వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలో కోనేటిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక రాంనగర్ కాలనీకి చెందిన గగనం శీను (31) మృతిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన శీను రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో స్థానిక కోదండ రామస్వామి ఆలయం సమీపంలోని కోనేటి వద్ద ఆయనకు చెందిన సెల్ఫోన్, ద్విచక్రవాహనం, దుస్తులు, చెప్పులు లభించాయి. సోమవారం ఉదయం కోనేటి నీటిలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఆరోగ్య సమస్యల కారణంగా ప్రమాదవశాత్తు నీటిలో పడి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మన పెన్షన్.. మన హక్కు

**తెలంగాణ సిపిఎస్ ఈ యు జోరు పెంచే!!.**
**నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ జనరల్ సెక్రెటరీ లక్ష్మీనరసింహారావు.**



ఊరుకొండ ఏప్రిల్ 20 (మనం న్యూస్): స్థానిక మండల పరిధిలోని సోమవారం రాచర్ల పల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సిపిఎస్ (కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్) ఉద్యోగుల గుండెల్లో 2004 సంది సిపిఎస్ అదొక పెనుభూతంల దాపురించిందని ఉపాధ్యాయులు జిల్లా ఉపాధ్యాయ సంఘం జనరల్ సెక్రెటరీ లక్ష్మీనరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్ అయ్యాక చేతికి చిల్లు గవ్వ రాకపోతే ఎట్లా బతకాలి? అని ఏడ్చినోళ్ళు ఎందరో? ఇగో అట్లా కుడి చేతిలో పడ్డ ఎలుకల కొట్టుమిట్టాడుతున్న సిపిఎస్ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచింది.టీఎస్ సీపీఎస్ఈయు(తెలంగాణ స్టేట్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్).

**నమోదు సభలు-నయా జోష్**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న టీఎస్ సిపిఎస్ఇయు సభ్యత నమోదు కార్యక్రమం ఒక యజ్ఞంగ నడుస్తుందని వ్యక్తం చేశారు.'ఒక్కటవుదాం ఓ పి ఎస్ (ఓల్ పెన్షన్ స్కీమ్) సాధించుకుందాం.అనే నినాదంతో సభ్యత్వాల నమోదు జోరుగా సాగుతుందని ఉద్యోగులందరిని ఒకే తాటి మీదకు తీసుకొచ్చేందుకు జరుగుతున్న ఈ ప్రయత్నం అభినందనీయమైనదని ఈ సంకేతం తెలంగాణ ఉద్యోగుల ఐక్యత ఎట్లా ఉందో అర్థమయితుందని నిరూపించారు.

**స్థిత ప్రజ్ఞ-- నాయకత్వం పక్కా ప్లానింగ్**

యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ బృందం నాయకత్వ పోరాటాలను పక్కన నడిపిస్తుందని, సిపిఎస్ చావాలి ఓ పి ఎస్ రావాలి అనే నినాదం చేస్తున్న ఈ ప్రళయ పోరు రిటైర్డ్ ఉద్యోగుల కష్టాలను బయటపెడుతున్న తీరు ప్రశంసనీయమని లక్షల మంది సిపిసి ఉద్యోగుల కోసం కుటుంబ భద్రత కోసం మీరు పడుతున్న తపనకు జేజేలు కొట్టాల్సిందే అని పలువురు ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. టీఎస్ సీపీఎస్సీ యూ సభ్యత నమోదు కార్యక్రమం కేవలం ఫామ్ లను పూర్తి చేయడం కాదు,అది ఒక హక్కుల సాధన ప్రతీన అంటూ,ఈపోరాటంలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని మన రిటైర్మెంట్ జీవితాన్ని కాపాడుకోవాలని టి.ఎస్.సి.పి.ఎస్ పాత పెన్షన్ కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికి సలాం జై తెలంగాణ జై జై తెలంగాణ ఉద్యోగులు అంటూ నినదించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి, ఉపాధ్యాయులు జగదీష్,బాలు, సంతోష్,లక్ష్మి,

# సర్కారు బడి - చదువుల గుడి

**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట.**
**- ప్రధానాచార్యులు గుమ్మకొండ ఆనంద్.**
**బాలల చదువు- భవితకు వెలుగు!!**
**స్థానిక సర్పంచ్ మేకల మంజుల శ్రీనివాసులు.**



ఊరుకొండ ఏప్రిల్ 20 (మనం న్యూస్): స్థానిక మండల పరిధిలోని సోమవారం నేతాజీ విగ్రహం చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం స్థానిక ప్రధాన చార్యులు గుమ్మకొండ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ మేకల మంజుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది.ఇట్టి సమావేశంలో స్థానిక ప్రధాన చార్యులు వ్యాఖ్యానిస్తూ 'బడిబాట..ప్రగతికి పూలబాట 'అనే నినాదంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏట జూన్ మాసంలో 2026-27 సౌ నికి,ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని తెలంగాణ నిర్మాత సిద్ధాంతకర్త ఆశ్చర్య కొత్తపల్లి జయశంకర్ గౌరవార్థం.ఈ కార్యక్రమానికి ఆయన పేరు పెట్టారని ఊరూరా ర్యాలీలు తీస్తూ వాడ వాడల అవగాహన కల్పించడమే విద్యార్థులను బడికి రప్పించడమే దీని ప్రధాన ముఖ్య లక్ష్యం.బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని మళ్లీ పాఠశాలలో చేర్పించడం.ఐదేళ్లు నిండిన పిల్లలను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలకు మళ్ళించటం.ప్రభుత్వ పాఠశాలల్లో లభించే ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో మధ్యాహ్న భోజనం వంటి ప్రయోజనాలపై తల్లిదండ్రులకు నిత్య అవగాహన కల్పించటం.ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడంలో అతిశక్తి లేదని ఉపాధ్యాయులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు కలిసి ఇంటింటికి తిరిగి చదువు ప్రాముఖ్యతను వివరించి ముఖ్యంగా అణగారిన వర్గాల పిల్లలకు బాల బాలికలకు విద్య అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపించాలని స్థానిక సర్పంచ్ మేకల మంజుల ఆకాంక్షించారు. విద్య అనేది ఒక 'వజ్రాయుధం 'ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యావంతమైన నూతన సమాజాన్ని తయారు చేయడంలో అందరం కలిసి బడిబాటలో భాగస్వాములు అవ్వాలని ప్రతి బిడ్డను బడికి పంపి చదువుల అమ్మ ఒడిలో వారిని నిక్షిప్తం చేసి కృషి చేయాలని స్థానిక ప్రధానాచార్యులు గుమ్మకొండ ఆనంద్ దిశా నిర్దేశం చేశారు.వ్యక్తిత్వ వికాసంలో విద్య అత్యంత ప్రామాణికంగా అనిర్వచనీయమైన పాత్రను పోషిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను నమోదు చేయటం ద్వారా సమాజ భాగస్వామ్యంతో బడులను బలోపేతం చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుందని, అధికారులు ఇంటింటికి వెళ్లి ఉపాధ్యాయ అవసరాలను ఉపయోగించుకొని ర్యాలీలు నిర్వహించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కృతని చేయలై ఉండాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు విద్యార్థులు యువకులు, విద్యావంతులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది..

## జడ్చర్ల మున్సిపాలిటీ చివరి కౌన్సిల్ సమావేశం రగడ –

# కోట్ల బిల్లులపై తీవ్ర చర్చ!

జడ్చర్ల,మిడ్జిల్ ఏప్రిల్ 20 (మనం న్యూస్)జడ్చర్ల మున్సిపాలిటీలో (మంగళవారం) జరుగుతున్న చివరి కౌన్సిల్ సాధారణ సమావేశం రాజకీయ వేడి పెంచుతోంది. సీసీ రోడ్లు, వర్షపు నీటి కాలువలు, అభివృద్ధి పనులు అంటూ కోట్ల రూపాయల ప్రతిపాదనలు గౌరవ కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టడంతో పట్టణంలో తీవ్ర చర్చ జరుగుతోంది.

సమాచారం ప్రకారం, అన్ని వార్డులకు కలిపి సుమార్కు135 లక్షల వరకు పనులకు పరిపాలన ఆమోదం కోసం ప్రతిపాదనలు పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతి వార్డుకు సగటున ఐదు లక్షల రూపాయల మేర పనులు కేటాయిస్తున్నారని పేర్కొనడంతో, చివరి సమావేశం పేరుతో భారీ బిల్లులు మంజూరు చేసేందుకు ప్రయత్నమా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఇదే సమావేశంలో మున్సిపల్ కార్యాలయ విభాగానికి సంబంధించిన ఇంటర్నెట్ సేవలు 2026-27 ఆర్థిక సంవత్సరానికి్కి20,000 ఖర్చుతో రెన్యువల్, అవుట్సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, జనరల్ ఫండ్ ఖర్చులు, చైర్పర్సన్ మరియు కమిషనర్ ఆఫీస్ పనుల కోసం తిరుగు ఖర్చులు సహా




మొత్తం 48 అంశాలు చర్చకు తీసుకొచ్చినట్లు సమాచారం.

అలాగే చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిల్ సభ్యులకు హనరేరియం మరియు అలవెన్సుల పెంపు ప్రతిపాదనలు కూడా సమావేశ అజెండాలో ఉండటం రాజకీయంగా మరింత దుమారం రేపుతోంది. చైర్పర్సన్కు రూ.15,600, వైస్ చైర్పర్సన్కు రూ.65,000, కౌన్సిల్ సభ్యులకు రూ.3,250 చొప్పున చెల్లింపుల అంశం చర్చకు రావడం గమనార్హం.

కొత్త మున్సిపల్ కార్యాలయానికి ఫర్నిచర్, ఏసీ వంటి ఖర్చుల ప్రతిపాదనలు కూడా సమావేశంలో ఉంచినట్లు తెలుస్తోంది. అయితే ఇవన్నీ చివరి సమావేశంలోనే ఎందుకు తెరపైకి వస్తున్నాయి అన్నదానిపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

స్థానిక రాజకీయ వర్గాల ప్రకారం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు పేరుతో భారీ బిల్లులు మంజూరు చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు పట్టణ ప్రజలు మాత్రం ప్రజల సొమ్ము ఎక్కడికి వెళ్తోంది? అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు.

మొత్తంగా జడ్చర్ల మున్సిపాలిటీ చివరి కౌన్సిల్ సమావేశం అభివృద్ధి అజెండా కంటే ఎక్కువగా రాజకీయ విమర్శలు, అనుమానాలు, బిల్లుల చర్చలతో హాట్ టాపిక్గా మారింది. పాలకవర్గం ఈ ఆరోపణలు, విమర్శలకు ఎలా స్పందిస్తుందో చూడాలి.

---

## మహాత్మా శ్రీ విశ్వగురు బసవేశ్వర జయంతి వేడుకలు



కొత్తకోట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విశ్వగురు శ్రీ బసవేశ్వరుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా భాజపా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొమ్ము భరతు భూషణ్ మాట్లాడుతూ..12వ శతాబ్దానికి చెందిన మహాత్మ విశ్వగురు బసవేశ్వరులు ఒక గొప్ప సామాజిక విప్లవకారుడు, తత్వవేత్త మరియు కన్నడ కవి. కుల రహిత సమాజాన్ని నిర్మించడం కొరకు ఆయన చేసిన కృషి అనితరసాధ్యమైనది. హైందవ మతంలోని మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ లింగాయత్ (వీరశైవ) సాంప్రదాయాన్ని శివ-కేంద్రీకృత భక్తి ఉద్యమాన్ని బలోపేతం చేశారు.

ఈ కార్యక్రమం లో కొమ్ము భరత్ భూషణ్, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, సత్యం సాగర్, సాయిరాం, మద్దిగట్ల శ్రీనివాసరెడ్డి, గండు రవీందర్ గౌడ్, నెల్లికంటి శ్రీకాంత్ రెడ్డి, రాజారాం యాదవ్, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

**-కరపత్రం విడుదల చేసిన విశ్వబ్రాహ్మణులు.**

వనపర్తి ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి) శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవ వేడుకలు ఈనెల 26న ఘనంగా జరుపనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన ఉత్సవాల కరపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం చారి, గౌరవ అధ్యక్షులు చెన్నయ్య, ఆలయ అధ్యక్షులు యాదాచారి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సంతోష్, మధు, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆరాధన ఉత్సవాలకు తోచిన సాయం చేయాలని నిర్వాహకులు కోరారు.



## ప్రజావాణి ఫిర్యాదులకు వేగంగా పరిష్కరించాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**

వనపర్తి, ఏప్రిల్ 20 మనం న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పి సీఈవో యాదయ్యతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 50 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. వాటిని



సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి వద్ద నుంచి వచ్చిన అర్జీలతో పాటు ప్రజావాణిలో పెండింగ్లో ఉన్న వినతులను వారంలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.